# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
4 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం




# చివరి ఆయకట్టుకూ సాగు నీరందిస్తాం

**మాది రైతు పక్షపాత ప్రభుత్వం**

**అందుకే వరుణదేవుడు కరుణించి.. ప్రాజెక్టులు నింపి దీవించాడు**

**కేసీఆర్ ధరణి తో రైతులు పదేళ్లు గోస పడ్డారు**

**సాగు భూముల పరిష్కారానికి ఆదర్శంగా మేము త్వరలో కొత్త పథకం ప్రారంభిస్తాం**

**రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి**

**పాలేరు రిజర్వాయర్ నుంచి పాతకాల్వకు, భక్త రామదాసు ప్రాజెక్టు నుంచి ఆయా మండలాలకు సాగు జలాలు విడుదల చేసిన శీనన్న**



**పాలేరు ఆగష్టు 3 (నినాదం న్యూస్)**
కూసుమంచి మండలం లో ఈ వ్యవసాయ సీజన్ కాలానికి ఆయకట్టు పరిధిలో చివరి ఎకరాకు కూడా సాగునీరు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఆయన పాలేరు రిజర్వాయర్ వద్ద కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎన్నెస్పీ అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి గేటు ఎత్తి పాతకాల్వకు జలాలు విడుదల చేశారు. అనంతరం ఎర్రగడ్డ వద్ద భక్త రామదాసు ఎత్తిపోతల పథకం నుంచి ఈ ప్రాజెక్టు పరిధిలోని మండలాల కు సాగునీరు విడుదల చేశారు. ఇక్కడ ప్రాంగణంలో మొక్క నాటాక.. మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక.. దేవతల దీవెనలు కూడా దక్కి..మంచి వర్షాలు కురిశాయని, కృష్ణా పరివాహక పరిధిలో శ్రీశైలం నిండిందని, నాగార్జున సాగర్ పూర్తి దశకు చేరిందని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జూలై చివరి నాటికి నాగార్జునసాగర్ లోకి ఈ స్థాయిలో జలాలు చేరలేదని అన్నారు. సాగర్ కాల్వ వెంట లోటుపాట్లు తెలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఎన్ ఎస్ పీ అధికారులను ఆదేశించారు.

**రైతులకు మేలు చేయాలన్నదే మా లక్ష్యం**

రాష్ట్రంలోని రైతులకు మేలు చేయాలని, వారిని రాజులను చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్మని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అందుకే రూ.31 వేల కోట్లతో రుణమాఫీని అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో ఇంత తక్కువ కాలంలో సాగుదారుల సంక్షేమానికి కృషి చేసిన ప్రభుత్వం మరొకటి లేదని తెలిపారు.

-మిగతా 2లో




# మత్తు రహిత రాష్ట్రం కోసం కృషి

**మత్తు పదార్ధాల రహిత తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి బాధ్యతగా వ్యవహరించాలి మాదకద్రవ్యాల నిర్మూలనఅవగాహన సదస్సులో డిసిపి సురేష్ కుమార్**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో మత్తు పదార్థాల(మాదకద్రవ్యాల) రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని బాలనగర్ డిసిపి కే సురేష్ కుమార్ తెలిపారు. జగద్గిరిగుట్టలోని పోలీస్ స్టేషన్ పరిధిలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై శనివారం పాఠశాల విద్యార్థులతో ఫ్లెక్సీలు ప్లే కార్డులు చేత భూమి మాదకద్రవ్యాల నిర్మూలిద్దాం యువతను కాపాడి రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మారుస్తామంటూ నినాదాలు చేశారు. అనంతరం జగద్గిరిగుట్ట చివరిస్తా వద్ద విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. అనంతరం వైశ్య భవన్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి డీసీపీ సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై సమావేశానికి హాజరైన వారికి డ్రగ్స్ నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలైన మాదకద్రవ్యాలు, మద్యపానం, గుట్కా పాన్ మసాలా తదితర చెడువ్యవసనాలను అరికట్టడంలో సమాజంలో ప్రతిఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. దుకాణంలో చాక్లెట్ రూపంలో డ్రగ్ అమ్ముతుందడం విస్మయానికి గురి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. -మిగతా 2లో

# లెనిన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**పాలేరు ఆగష్టు 3 (నినాదం న్యూస్)**
గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టుల ఓట్లు సీట్లు తగ్గిన అనేక రూపాలలో కమ్యూనిస్టు సిద్ధాంతం, ఆశయాలు నిత్యం గెలుస్తూనే ఉన్నాయని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం నేలకొండపల్లి మండలంలోని మోటాపురం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన పార్టీ నాయకుడు చావా లెనిన్ సంస్మరణ సభకు తమ్మినేని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల కమిటీ సభ్యుడు ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని మాట్లాడుతూ కమ్యూనిస్టులు రోజురోజుకి బలహీనపడుతున్నారని విమర్శలు చేసేవారు కమ్యూనిస్టు సిద్ధాంతం, ఆశయాల గురించి తొలుత అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటమిలే కమ్యూనిస్టు బలానికి కొలమానం కాదన్నారు. నేడు సాక్షాత్తు పార్లమెంటు నిండు సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కమ్యూనిస్టు సిద్ధాంతాలను కమ్యూనిస్టుల మాటలను తన మాటలుగా ఉపన్యాసం చేస్తున్న విషయాలు విమర్శకులు




గుర్తించాలన్నారు. గత 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులను పెంచి పోషించారని అంబానీ, ఆదాని, టాటా బిర్లాలను వెనకేసుకొచ్చి వారు లేకుంటే దేశమే ముందుకు సాగదని చెప్పిన నాయకులు నేడు అదే కార్పొరేట్ శక్తులకు దేశాన్ని దోచిపెడుతున్నారని బిజెపి పాలనపై విరుచుకుపడుతూ కమ్యూనిస్టు మాటలు మాట్లాడుతున్నారన్నారు. బడ్జెట్లో పేదవాళ్ళందరిని విస్మరించారని, అంబానీ ఆదానీలను పెద్దవాళ్ళను చేసేందుకే బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని వారి నుండి దేశాన్ని రక్షించడానికే తాము పోరాటం చేస్తున్నట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారన్నారు. దేశంలో పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులను వ్యతిరేకించడమే లక్ష్యంగా సమ సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టులు నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్నారన్నారు. అటువంటి కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నేడు నిండు పార్లమెంటులో కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారంటే అది కమ్యూనిస్టు ఉపన్యాసమే గాని కాంగ్రెస్ మాటలు కావన్నారు. ఈ పరిణామాలు, మార్పులను కమ్యూనిస్టుల ఓట్లు సీట్లు బలాబాలాలపై విమర్శలు చేసేవారు గమనించాలన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, కాంగ్రెస్ హయాంలో మహాజన పాద యాత్ర పేరుతో నాలుగు నెలల పాటు ఐదు వేల కిలోమీటర్లు నడిచి నేడు పార్లమెంట్లో కాంగ్రెస్ నేతలు చెప్పే లెక్కలు ఉపన్యాసాలను తాను ఆనాడే చెప్పానన్నారు. -మిగతా 2లో

# హామీ మేరకు ఏకకాలంలో రుణమాఫీ

**మహిళా రైతులతో పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పర్యటన**

**నియోజకవర్గంలో ఇటీవల మరణించిన కుటుంబాలకు పరామర్శ**

**హుస్నాబాద్ ,ఆగస్టు 3 భీమదేవరపల్లి (నినాదం న్యూస్)**
ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తుంది అని మహిళా రైతులతో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గంలోని హుస్నాబాద్ , చిగురు మామిడి , వెన్కె పల్లి సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో పలు గ్రామాల్లో పర్యటించారు. నియోజకవర్గంలో ఇటీవల వివిధ కారణాలతో పలు మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇక గ్రామాల్లో పర్యటనలో భాగంగా పార్టీ కార్యకర్తలు సామాన్య ప్రజలతో ముచ్చటించారు. రోడ్డు పై ఆర్టీసి బస్సు ప్రయాణికులతో ముచ్చటించారు. మహిళలు ఉచితంగా అందుతున్న ప్రయాణం పై ఆరాధిసారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ



స్కీమ్స్ లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా ఇబ్బందులు ఉంటే ఎడిట్ ఆప్షన్ ఇచ్చారని వెంటనే అధికారులకు డీటైల్స్ ఇవ్వాలని సూచించారు. చిగురు మామిడి మండలంలోని చిన్న ములకనూరు వెళ్తుండగా దారిలో వరి నాట్లు వేస్తున్న రైతులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ చేసిందని ఇప్పటికే లక్ష ,లక్ష 50 వేల లోపు ఉన్న వారికి రుణమాఫీ పూర్తయిందని వారికి వెల్లడించారు. ఒక వేళ రైతు రుణమాఫీ కానీ వారు ఎవరైనా ఉంటే మండల వ్యవసాయధికారిని కలిసి వివరాలు ఇవ్వాలని రైతులకు సూచించారు. -మిగతా 2లో

## దుద్యాల మండల అభివృద్ధికి నిధులు కేటాయించండి

**కడ అధికారి వెంకట్ రెడ్డిని కలిసిన దుద్యాల మండలం నాయకులు**



**కొడంగల్ ఆగష్టు 3 నినాదం న్యూస్**

దుద్యాల నూతన మండల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించి, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని దుద్యాల మండల నాయకులు అన్నారు. శనివారం కడ అధికారి వెంకట్ రెడ్డిని కలిసిన వారు దుద్యాల నూతన మండలంగా ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతుందని,ఇంతవరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాబట్టి దుద్యాల మండల అభివృద్ధి కోసం, 22 రకాల అంశాలను లేఖలో రాసి కడ వెంకట్ రెడ్డికి అందించారు.వెంకట్ రెడ్డికి సమర్పించిన లేఖలో అంశాలను పొందుపరిచారు.

1. దుద్యాల గ్రామం యందు సామూహిక మండల కార్యాలయాలు ఏర్పాటు చేయడం
2. పోలీస్ స్టేషన్ ఏర్పాటు
3. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు
4. వెటర్నరీ వైద్యశాల ఏర్పాటు
5. గ్రంథాలయం ఏర్పాటు
6. మండల కేంద్రం నుండి కోస్గి కొడంగల్ పట్టణాలతో పాటు జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించుట
7. దుద్యాల గేటు యందు ఎక్స్ ప్రెస్ బస్టాప్ సౌకర్యం కల్పించుట
8. మల్లికార్జున దేవాలయం దగ్గర కళ్యాణ మండపం ఏర్పాటు
9. మండల కేంద్రం లో షాది ఖానా ఏర్పాటు
10. కమ్యూనిటీ భవనాల నిర్మాణం
11. బీసీ, ఎస్సీల స్మశాన వాటిక లకు భూమి కేటాయింపు
12. దుద్యాల గేటు నేషనల్ హైవే ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటు
13. దుద్యాల మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు
14. అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణం
15. మండల మహిళా సమాఖ్య భవన నిర్మాణం
16. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసంపూర్తి భవనం పూర్తి చేయడం
17. శిథిలావస్థకు చేరిన దుద్యాల గ్రామపంచాయతీ భవనం స్థానంలో నూతన భవన నిర్మాణం
18. అద్దె భవనంలో కొనసాగుతున్న ఆయుర్వేదిక్ దవఖానకు పక్కా భవన నిర్మాణం
19. మండల కేంద్రంలోని గోపెమ్మ చెరువును మినీ ట్యాంకుబండ్ గా ఏర్పాటు చేయడం
20. దుద్యాల గ్రామ ఆవాస తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం
21. ఎస్బిఐ బ్యాంకు ఏర్పాటు చేయడం.
22. కుదురుమళ్ళ, నుండి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం

ఈ విధంగా దుద్యాల మండలంలో పైన తెలియపరిచిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని కడ అధికారి వెంకట్ రెడ్డి ని కోరినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో దుద్యాల మండల బిఆర్ఎస్ నాయకులు, మడిగే శ్రీనివాస్, శాసం వెంకటయ్య, బసప్ప మాజీ సర్పంచ్, పాల్గొన్నారు.

## హామీ మేరకు ఏకకాలంలో రుణమాఫీ

(మొదటిపేజీ తరువాయి..)

తమ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని.. గతంలో పంట నష్టపోయిన వారికి ఎలాంటి నష్ట పరిహారం వచ్చేది కాదని తెలిపారు. తమ ప్రభుత్వం రాగానే పంట నష్టపరిహారాన్ని చెల్లించామన్నారు. మహిళా రైతులతో వరి నాట్లు ఎలా జరుగుతున్నాయని ,వ్యవసాయ పనులు జరుగుతున్న తీరు పై ఆరా తీశారు..వ్యవసాయ పనుల్లో మహిళా రైతు పాడిన పాటను ఆసక్తిగా గమనించారు.ఈ సందర్భంగా రైతులు వారి సమస్యలను మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చారు.సమస్య పరిష్కారం పై అధికారులను ఆదేశించారు. చిగురు మామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో పలు కాలనీల్లో బైక్ పై పర్యటించారు. గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. హుస్నాబాద్ రైతుల కల తీరుతుందని ఇచ్చిన మాట ప్రకారం గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేస్తున్నామని కాలువలు భూసేకరణ పెండింగ్ పనులు కోసం 437 కోట్లు విడుదలకు మొన్ననే క్యాబినెట్ ఆమోదించిందనీ నియోజకవర్గ ప్రజలతో ముచ్చటించారు. వచ్చే సీజన్ లోపు గౌరవెల్లి నుండి నీళ్ళు ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే పలు రోడ్లకు సంబంధించిన పనులు నడుస్తున్నాయని వాటి పనులు వేగంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.



# మత్తు రహిత రాష్ట్రం కోసం కృషి

(మొదటిపేజీ తరువాయి..)







చిన్నపిల్లలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు సంపాదనపై ఉన్న శ్రద్ధకన్నా వారిని సన్మార్గంలో నడిపేలా కృషి చేయాలని, ఈ బాధ్యతను ఉపాధ్యాయులు కూడా తీసుకోవాలని డీసీపీ సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలుగా మారిన తర్వాత ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని డబ్బు అప్పుగా తీసుకోవచ్చు కాని ఆరోగ్యం చెడిపోతే ఎవరూ అప్పుగా ఇవ్వలేరని అందరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమాజంలో ఎక్కడ ఎటువంటి ప్రభావం కనిపిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డ్రగ్స్ తీసుకున్న వారి సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. రాత్రిపూట తమ బతుకు దెరువు కోసం శ్రమించే ఆటోడ్రైవర్లు కూడా మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. రాత్రిపూట ఎక్కువగా డ్రగ్స్ గంజాయి అలవాటు ఉన్నవారు రాత్రిపూట తిరిగే అవకాశం ఉన్నందుకు వారి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్లో 53 బస్తీలు ఉండగా అన్ని బస్తీలలోని యువత, ఆటోడ్రైవర్లు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, హాజరయ్యారు.

# చివరి ఆయకట్టుకూ సాగు నీరందిస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

**అప్పుడంతా భారమే..** గత బీఆర్ఎస్ పాలనలో రూ. 7లక్షల 16 వేల కోట్ల అప్పుల భారాన్ని ప్రజలపై మోపారని మంత్రి పొంగులేటి విమర్శించారు. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకున జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉండేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రోజుకు 16, 17 గంటలు కష్టపడుతూ.. ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తెస్తున్నామని అన్నారు.

**ధరణి.. ఇక బంగాళాఖాతంలోకే..** గత ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ కలిసి.. రైతులను నిలువునా ముంచేలా.. ధరణి ని ప్రవేశపెట్టి రైతులను గోస పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక దీనిని బంగాళాఖాతంలో కలిపేస్తామని.. అప్పటి పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రకటించారని.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక తమ ప్రభుత్వం జాతీయ స్థాయిలో సర్వే చేపట్టి.. అందరికీ ఆమోదయోగ్యంగా.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే సరికొత్త పథకాన్ని త్వరలోనే ప్రవేశపెడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, తిరుమలాయపాలెం జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బాణోతు శ్రీనివాస్, బోడా మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకటరెడ్డి, మంకెన వాసు, రామిరెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లెనిన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

(మొదటిపేజీ తరువాయి..)




నేలకొండపల్లి మండలంలో మోటాపురం గ్రామం కమ్యూనిస్టు ఉద్యమ కేంద్రం అన్నారు. గ్రామానికి ప్రత్యేకమైన చరిత్ర ఉందన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన నాయకత్వాన్ని అందించిన గ్రామం అన్నారు. ఈ ప్రాంతంలో ఎవరికి కష్టం నష్టం ఇబ్బందులు వచ్చిన వెంటనే కమ్యూనిస్టు నాయకులు స్పందిస్తూ ఆయా కుటుంబాలను ఆదుకుంటూ అండగా నిలబడి ఆదర్శంగా నిలిచిన గ్రామం అన్నారు. ఖమ్మం జిల్లాలో మోటాపురం, తెల్లారుపల్లి లాంటి అనేక గ్రామాలంటేనే శత్రువుల గుండెల్లో దడ పుట్టేదన్నారు. అటువంటి ధీరోదాత్తమైన పోరాటాలు నిర్వహించిన చరిత్ర మోటాపురానికి ఉందన్నారు. ఇట్లాంటి గ్రామంలో పుట్టి పెరగడం, కమ్యూనిస్టుగా బతకడమే గర్వకారణమన్నారు. ఓ సినిమా కవి రాసిన... ఒక్కరోజైనా ఒక్కసారైనా కమ్యూనిస్టుగా బ్రతుకు నేస్తమా! ఆ గొప్ప నీకు తెలుస్తుంది మిత్రమా! అనే పాటను గుర్తు చేస్తూ కమ్యూనిజం యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. కమ్యూనిస్టు అనేవాడు తన సొంతం కోసం కాకుండా నిత్యం సమాజం కోసం ఆలోచిస్తూ బ్రతుకుతాడన్నారు. నెహ్రూ, గాంధీజీలు సమాజం కోసం ఆలోచించినా వారు ఆశించిన ఫలితాలు, సమస్యల నుండి విముక్తి చేసే మార్గం వారికి తెలియదన్నారు అది కమ్యూనిస్టులకే సాధ్యమవుతుందన్నారు. మహత్తరమైన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని పుణికిపుచ్చుకుంటేనే సమాజ విముక్తి లభిస్తుందన్నారు. అట్లాంటి ఆదర్శ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి లెనిన్ అన్నారు. అందరి కష్టాలు తనవే, తన కష్టాలు మాత్రం తన ఒక్కడివేనంటూ అందరి సంతోషం, సుఖం కోసం తన చివరి శ్వాస వరకు ఉద్యమిస్తూ మంచి కమ్యూనిస్టుగా పేరు తెచ్చుకొని ప్రజలందరి ఆదరాభిమానాలను పొందాడన్నారు. సిద్ధాంతం కోసం ప్రాణాలర్పించిన వారిలో లెనిన్ కూడా వేగుచుక్క లాంటివాడన్నారు. ఎర్రజెండా కోసం చివరి శ్వాస వరకు పోరాడి చనిపోయిన ప్రతి ఒక్కరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని వారిని నిత్యం స్మరిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. అదే కమ్యూనిస్టు సిద్ధాంతం అన్నారు. ఆ విశ్వాసంతో రాబోయే కాలంలో ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి అద్భుతమైన మహనీయుని పేరు పెట్టుకొని తన జన్మ సార్థకం చేసుకున్న చావా లెనిన్ బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ చావా లెనిన్ ఆకస్మిక మరణం బాధాకరమన్నారు. లెనిన్ పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకిత భావంతో పనిచేస్తూ గ్రామంలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. పార్టీ మండల కమిటీ సభ్యునిగా, ప్రజాప్రతినిధిగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారన్నారు. లెనిన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, మన్నేపల్లి సుబ్బారావు, సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్, గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, రాసాల కనకయ్య, బెల్లం లక్ష్మి, ఏలూరి రంగారావు, కూసుమంచి మండల కార్యదర్శి రమణారెడ్డి, తాళ్లూరి రవి, తోటకూరి రాజశేఖర్, తాళ్లూరి శ్రీనివాసరావు, గుగులోతు వీరు, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, పెద్దిరాజు నరసయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

- కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులతో సమిష్టిగా కృషి చేయాలని బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. బిజెపి నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ విస్తరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరిరావు ముఖ్య అతథిగా హాజరై కమిటీలో ఎంపికైన సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం భాజపా నేతలు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కుల,మతా, ప్రాంతాలకు అతీతంగా దేశ భవిష్యత్తు కోసం నిరంతరం పాటుపడుతూ సామాజిక సంక్షేమానికి మొదటి ప్రాధాన్యమిచ్చే పార్టీ అని పేర్కొన్నారు.నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా అందరూ కలసి ఐకమత్యంతో పనిచేయాలని, కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నియామక పత్రాలు అందుకున్న వారిలో అల్వాల్ దేవేందర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా,అప్పారావు ఇంటలెక్చువల్ కన్వీనర్, బిల్డర్ సెల్ కన్వీనర్‌గా శ్రీమన్నారాయణ,వెంకటేష్ ముదిరాజ్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, సురేష్ ఓ సి సెల్ కన్వీనర్, ఎల్ల సుబ్బారెడ్డి బిజినెస్ సెల్ కన్వీనర్, గారి యాదయ్య ఎస్సీ మోర్చా అధ్యక్షులు, అధికార ప్రతినిధిగా సంతోష్, సోషల్ మీడియా కన్వీనర్ గా కూన ప్రసాద్, సోషల్ మీడియా కోకన్వీనర్ గా నరేంద్ర, ట్రేడ్ సెల్ కన్వీనర్ నరేష్ గుప్తా, ట్రేడ్ సెల్ కో కన్వీనర్ గా స్టాలిన్ రావు, యూత్ అధ్యక్షుడిగా అవినాష్, సీనియర్ సిటిజన్ సెల్ కన్వీనర్ వెంకట రామకృష్ణ జోయాసులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పాండు, సందీప్ ఓబీసీ సెక్రెటరీ, మల్లేష్ గౌడ్ ఓబీసీ ఎగ్జిక్యూటివ్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా అర్చన మొదలగువారు నియామక పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసి నాగరాజ్ ,జిల్లా నాయకులు చక్రధర్ ,ప్రొఫెసర్ చంద్రమౌళి, శేషారావు, పద్మ ప్రసాద్, రవి,మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి సచిన్, శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి కౌశిక్, సతీష్ కృష్ణ, ఉపాధ్యక్షులు బాబు చౌదరి, బీజేవైఎం అధ్యక్షుడు నరసింహారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పచ్చదనం-పరిశుభ్రతపై సమావేశం : ఎంపీడీఓ



**మహేశ్వరం, ఆగస్టు 3 (నినాదం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామాల్లో పటిష్టంగా అమలుపరిచి విజయవంతం చేయాలని అమనగల్లు మండల ఎంపీడీఓ కుసుమ.మాధురి అన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎం.ఈ.ఓ. సర్ధార్ మున్సిపల్ కమిసనర్ వసంత,వైద్యదికారి మంజుల దేవి.ఏపియం వెంకట్ రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారులు,గ్రామపంచాయతీ కార్యదర్శిలతో కలిసి ఎంపీడీఓ కుసుమ మాధురి స్వచ్ఛ దనం.పచ్చదనం కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లెలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేయాలని ఉద్దేశ్యంతో ఈ నెల 5 నుండి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం చేపట్టనుందని ఈకార్య క్రమంతో ప్రతి గ్రామం పారిశుధ్యంతో స్వచ్ఛదనం, మొక్కలు నాటడంతో పచ్చదనం సంతరించుకుని గ్రామాల రూపు రేఖలు మారేలా గ్రామస్థాయి అధికారులు నాయకుల,ప్రజల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ నెల 5న గ్రామాల్లో నీస్వయం సహాయక సంఘాల మహిళలతో,యువతతో సమావేశము నిర్వహించి వారితో గ్రామాల్లో ర్యాలీలు చేపట్టాలన్నారు.ఈ నెల 6న ప్రతీ గ్రామంలో ఉన్న త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించి, క్లోరినైజేశన్ చేపట్టాలని, 7న రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చే కార్యక్రమం,8న వైద్యాధికా రులతో కలసి డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడకుండా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని, 9న ప్రభుత్వ కార్యాలయ పరిసరాల ను శుభ్రం చేయించాలని, అదేవిదంగా వనమహో త్సవంలో భాగంగా మొక్కలను నాటాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో పతిష్టవంతంగా అమలు చేసి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు. మహిళల సంఘాల అధికారులు వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలే ప్రాణకోటికి జీవనాధారం

- పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత
- చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్
- శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్ లో హరితహారం

**చేవెళ్ల ఆగస్టు 03 (నినాదంన్యూస్):**

మొక్కలే ప్రాణకోటికి జీవనాధారం అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం సత్య సాయి గ్రామర్ హైస్కూల్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి సేవ్ ట్రీస్ సేవ్- లైఫ్, ట్రీస్-ఎర్త్, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ పాఠశాల డైరెక్టర్ వినోద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ... హరితహారంలో ప్రతి ఒక్కరు భాగ్య స్వాములు కావాలని కోరారు. పచ్చదనాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని, మానవ మనుగడకు మూలధరమైన అడవులను కాపాడి వన్యప్రాణుల సంరక్షణకు కృషి చేయాలన్నారు.ప్రతి ఒక్కరూ అడవుల పెంపకంతో పాటు రహదారుల వెంబడి గ్రామీణ ప్రాంతాల వీధుల్లో ప్రభుత్వ కార్యాలయాలలో పాఠశాలల ఆవరణలో మొక్కలను పెంచి వాటిని సంరక్షించాలన్నారు. అలాగే పుట్టినరోజు కేక్ కటింగ్ తో పాటు విధిగా ఒక మొక్కను నాటాలని హితవు పలికారు. పాఠశాల ప్రిన్సిపల్ స్నేహలత, అరుణ్ మాట్లాడుతూ... మొక్కలు పెంచితే వానలు వస్తాయని చెట్లను పెంచు ఆక్సిజన్ పీల్చు అనే నినాదాలను ఉదహరిస్తూ చెట్ల వల్ల ఆక్సిజన్ మనం వాడే పేపర్ రబ్బర్ లాంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# ఘనంగా మేయర్ నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు

**మహేశ్వరం, ఆగస్టు 3 (నినాదం న్యూస్)**

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలను ఆమె స్వగృహంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. తర్వాత ప్రత్యేకంగా తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రఘు, డీఈఈ జ్యోతి, ఏఈలు బిక్కు నాయక్, వినీల్ గౌడ్, టి.పి.ఓ. బాలప్ప, వివిధ శాఖ అధికారులు సిబ్బంది కేక్ కట్ చేసి పూల మాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, తోట శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి దర్శన్ రెడ్డి, నిమ్మల శ్రీకాంత్ గౌడ్ కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు మత్తు పదార్థాలపై దూరం ఉండాలి : ఎక్సైజ్ సిఐ

**మహేశ్వరం ఆగస్టు 3 (నినాదం న్యూస్)**



మలక్ పేట్ నియోజకవర్గ సైదాబాద్ పలు డివిజన్లో మత్తు పదార్థాలపై యువత దూరంగా ఉండాలని మలకపేట ఎక్సైజ్ సిఐ గోపాల్ హెచ్చరించారు. ఎలాంటి మత్తు పదార్థాలు డ్రగ్స్, నోసెటావో, ఎండిఎంఎ, హీరోయిన్, ఎల్ ఎస్ డి, కో కాయిన్, బ్రోన్సుగాల్, ఎన్ డి పి ఎల్ లిక్కర్స్ వాతం సారాయి సేవించినా, అమ్మినా, కొన్నా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఒక ప్రకటనలో తెలిపారు. భౌతికజి ఉరుగుతూ శిక పరిస్థితు ఇట్టి సంబంధిత కార్యక్రమాలపై ఎలాంటి సమాచారం మలక్ పేట్ ఎక్సైజ్ సీఐ సంబరు. 8712659641 కి సమంచారం ఇవ్వగలరని, సమాచారం. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని పరామర్శించిన దళిత నాయకులు



**భీమదేవరపల్లి ఆగస్టు 3 (నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం, కొప్పురులో ఇటీవల మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ కుటుంబాన్ని శనివారం రోజు దళిత నాయకులు పరామర్శించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు రేణిగుంట్ల బిక్షపతి సహోదరుడు శ్రీనివాస్ అకస్మాత్తుగా మరణించడంపై విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు ఖండే సుధాకర్, బీసీ సంఘం నాయకుడు వేముల జగదీష్, అంబాల చక్రపాణి, కొమ్ముల రవీందర్, బైరి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# తాళం పగల కొట్టి.. ఇంట్లో చోరీ

**కోదాడ,ఆగస్టు 3 (నినాదం న్యూస్):**



ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు తాళాలు పగలకొట్టి విలువైన బంగారు ఆభరణాలను దొంగలించిన సంఘటన అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మర బండ పాలెం లో చోటుచేసుకుంది. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గత నెల 31 వ తారీకు నుండి 3 వ తారీకు మధ్యలో తమ్మర బండ పాలెం గ్రామానికి చెందిన కనగాల నవీన్ ఇంట్లోకి గుర్తుతెలియని దొంగలు అక్రమంగా ప్రవేశించి తలుపులు పగల కొట్టి బీరువాలో ఉన్న తులంన్నారా బరువు గల లాకెట్ తో పాటు నల్లపూసల బంగారం గొలుసు ,1/2 కేజీ వెండి బరువు గల పూజ సామాగ్రిని దొంగిలించినట్లుగా తెలిపారు .వీటి విలువ సుమారు 50 వేల వరకు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి జిల్లా కేంద్రం నుండి క్లూస్ టీం పిలిపించి విచారణ చేస్తున్నట్లుగా తెలిపారు.



## పాలేరు నియోజకవర్గంలో
## పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

**పాలేరు ఆగష్టు 3(నినాదం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలంలోని ఈశ్వరమాదారం గ్రామంలో సూర్యనారాయణ రెడ్డి కుటుంబాన్ని, రాజుపేటలో విజయ రెడ్డి కుటుంబాన్ని, జుజ్జుల్ రావుపేటలో శేఖర్ రెడ్డి, నర్సింహారెడ్డి కుటుంబాలను, కూసుమంచిలో చెన్ను వెంకటరమణ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక ఉచిత క్యాంపు పోస్టర్ ను రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం నేలకొండపల్లి మండలంలో చావా లెనిన్ బాబు దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించారు. అనంతనగర్ లోని గురుకుల పాఠశాలలో పియస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలంలోని సాయిగణేష్ నగర్ లో గల క్యాంపు కార్యాలయంలో నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కలిశారు.

## అంతర్జాతీయ తైక్వాండో ప్రతిభ





**అల్వాల్, ఆగస్టు 3 (నినాదం న్యూస్)**

అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటాపురంలోని మహా బోధి విద్యాలయ విద్యార్థిని డోలి పవిత్ర అంతర్జాతీయ తైక్వాండో పోటీలో బంగారు. హాస్య పథకాలు సాధించింది. ఇటీవల దక్షిణ కొరియాలో నిర్వహించిన అండర్ 39 కిలోల విభాగంలో పథకాలు గెలుచుకుంది. శనివారం బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పవిత్రను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సత్కరించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అంకిత భావం పట్టుదల శ్రమ క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించవచ్చు అని పవిత్ర నిరూపించిందని అభినందించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్, బద్దం పరశురాం రెడ్డి, డోలి రమేష్, డోలి సుధాకర్, డోలి కృష్ణ, రాపర్తి చంద్రశేఖర్, వాణి, తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి రూపాదేవి సంస్మరణ సభ

**చొప్పదండి ఆగస్టు 3 (నినాదం న్యూస్)**

చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సతీమణి మేడిపల్లి రూపాదేవి సంస్మరణ సభను శనివారం చొప్పదండి కేంద్రంలోని జి.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంటు సభ్య లు బండి సంజయ్, మాజీ శాసనసభ్యులు, పలువురు ప్రజా ప్రతినిధులు, మండల అధ్యక్షులు పాల్గొని ఎమ్మెల్యే మెడికల్ సత్యం కి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# ఘనంగా గంగపుత్రుల బోనాలు

**అల్వాల్, జూలై 3 (నినాదం న్యూస్)**

అల్వాల్ జిహెచ్ఎంసిమచ్చ బొల్లారం మహాత్మా గాంధీ నగర్ లోని గంగపుత్ర సంఘం నుండి భూ లక్ష్మమ్మ ఆలయం వరకు అమ్మవారికి పెద్ద సంఖ్యలో మహిళలు బోనాలు సమర్పించారు. సురేష్ సేవాసమితి వ్యవస్థాపక చైర్మన్ నర్ల సురేష్ గంగపుత్ర మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ భక్తిశ్రద్ధలతో సామూహికంగా సమర్పించే బోనాలు అమ్మవారికి ఎంతో ప్రీతికరమని అమ్మ ఆ నైవేద్యాన్ని ఇష్టంతో స్వీకరించి భక్తులందరి కోరికలను తీరుస్తుందని భక్తులకు ఏ ఆపద రాకుండా కాపాడుతుందని తెలిపారు. సంఘం సభ్యులు సలాం పందిరితో పోతరాజులతో డప్పు వాయిద్యాలతో ఆడపడుచులు అమ్మవారి బోనాలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఈ కార్యక్రమంలో ప్రవళిక, సరిత, సత్యమ్మ పబ్బ లలిత, భాగ్యలక్ష్మి యాదమ్మ ఈశ్వరమ్మ గరబోయిన పద్మ, గంగపుత్ర సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాల్య మిత్రులు ఆత్మీయ సమ్మేళనం

**అల్వాల్, ఆగస్టు 3 (నినాదం న్యూస్)**

బాల్య మిత్రుల ఆత్మీయ సమ్మేళనం లియానియా రిసార్ట్స్‌లో ఇంకనంగా నిర్వహించుకున్నారు. దాదాపు 55 సంవత్సరముల కిందట ఆంధ్రప్రదేశ్ అమలాపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న బాల్య స్నేహితులు అందరూ కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని గత స్మృతులను గుర్తు చేసుకున్నారు .ఎన్నో రోజులుగా చూడని ముఖ పరిచయమును చేసుకొని ఆనంద భాష్పాల తో అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రతి సంవత్సరము ఒకసారైనా కలుసుకుందామని అభిప్రాయపడ్డారు. ఈ ఆత్మీయ కలయిక మాచి రాజు జోగిరాజు భుజస్కందాల పైన వేసుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు .నిముషకవి సూర్యనారాయణఎర్రమిల్లిసత్యనారాయణమూర్తి నరసింహ శాస్త్రి , శ్రీనివాస్ ,శర్మ బాలాజీ పురుషోత్తం, రామన్న మిత్ర బృందం పాల్గొన్నారు.



# నాణ్యత పరిమాణాలతో అభివృద్ధి పనులు చేయాలి

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, ఆగస్టు3 (నినాదం న్యూస్)**

అభివృద్ధి పనులు నాణ్యత పరిమాణాలతో చేపట్టాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని పెద్ది పరమారెడ్డి, కాలనీలో 24 లక్షల వ్యయంతో చేపట్టనున్న సి.సి.రోడ్డు పనులను అధికారులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యతతో పరిమాణాలతో పనిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకొని పనులను పర్యవేక్షించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో డి.ఈ.కార్తీక్ వాటర్ వర్క్స్ మేనేజర్ సుజయ్ టిఆర్ఎస్.నాయకులు డోలి రమేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,, అనిల్ కిషోర్,ఢిల్లీ పరమేష్,పవన్,మహేష్,ప్రశాంత్. శరణ్ గిరి, రెడ్డి,శోభన్,జావేద్,సులోచన,హరిత, కాలనీ సభ్యులు సభ్యులుఆర్.శ్రీకాంత్, సంతోష్, రాజిరెడ్డి, నరసింహ, శరత్ రెడ్డి, పాల్గొన్నారు.



# ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలి

**- సొంటి రెడ్డి పున్నారెడ్డిని కలిసిన యూరోఫ్లెక్స్ ట్రాన్స్మిషన్ వర్కర్స్ యూనియన్ సభ్యులు**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం న్యూస్)**

ఆయా కంపెనీల యూనియన్ సభ్యులు ఐకమత్యంగా ఉండి కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవాలని అందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ గాంధీ నగర్ లో ఉన్న యూరోప్లెక్స్ కంపెనీకి సంబంధించిన యూరోప్లెక్స్ ట్రాన్స్మిషన్ వర్కర్స్ యూనియన్ సభ్యులు శనివారం సొంటిరెడ్డి పున్నారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ వారికి ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించే ప్రక్రియలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని యూనియన్ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏరోప్లెక్స్ ట్రాన్స్మిషన్ వర్కింగ్ యూనియన్ జనరల్ సెక్రెటరీ. వి ఆంజనేయ రెడ్డి , కృష్ణా రెడ్డి గారు , డి విజయ్ కుమార్, ఆర్ సత్యనారాయణ ,నాగరాజు, గురుమూర్తి ,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ను సన్మానించిన జాజుల



**కరీంనగర్, ఆగస్టు 3(నినాదం న్యూస్ )** సమగ్ర కుల గణన ముగింపు యాత్ర సందర్భంగా రెవెన్యూ గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కరీంనగర్ జిల్లాకు చెందిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ను శాలువా మరియు పూల బొకే ఇచ్చి సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, బీసీ సంక్షేమ సంఘం లో నిరంతరం కార్యక్రమాలు చేపడుతు చురుకుగా పాల్గొని , బీసీల సమస్యలపై వెంటనే స్పందిస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తు , అవతలి వారు ఏమన్నా పట్టించుకోకుండా బీసీ ఉద్యమకారుడిగా సభలలో అందరినీ ఉత్తేజ పరుస్తూ సభను విజయవంతం చేయాలని అందరితో కలిసికట్టుగా పనిచేస్తున్న బీసీల తమ్ముడు మన దొగ్గలి శ్రీధర్ కు ఈ చిన్న సన్మానం అని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పారిశుద్ధ్య పనులపై ఫోకస్ పెట్టిన కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్..



**కరీంనగర్, ఆగస్టు 3(నినాదం న్యూస్ )** కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ శనివారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలో పారిశుద్ధ్య పనుల పై ఫొటోస్ పెట్టారు. డివిజన్లోని పలు కాలనీలో మున్సిపల్ కార్మికులతో మురికి కాలువలను శుభ్రం చేయించారు. ప్రజలు క్రిమి కీటకాలు , దోమల బారిన పడకుండా బ్లీచింగ్, క్రిమిసంహారక రసాయనాలను,ఆయిల్ బాల్స్ ను వేయించారు. కార్పొరేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో డివిజన్లోని పలు ప్రాంతాల్లో మురికి నీరు నిలిచిందని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దని ఉద్దేశంతో పారిశుద్ధ్య పనులపై ఫోకస్ పెట్టినట్లు ఆయన చెప్పారు.

# ఆ అమ్మ చూపు సజీవం

నేత్రదానంతో ఇద్దరికి చూపు...
- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు
- నేత్రాలను సేకరించిన ఎల్ వి పి టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్.



**జమ్మికుంట, ఆగస్టు 3(నినాదం న్యూస్)** పెద్దపల్లి జిల్లా, కాల్వశ్రీరాంపూర్.మండలం ,మీర్జంపేట గ్రామ నివాసి అయిన రామిని తిరుపతమ్మ (67) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు ,చిదురాల శ్రీనివాస్ లు ,నిత్యం యోగ సాధన సభ్యులైన వారి కుమారులకు నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంక్ కి పంపడం జరిగింది. తిరుపతమ్మ మృతి చెందిన ఆమె కండ్లు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త రాజవీరు ,కుమారులు కోడండ్లు శ్రీనివాస్–మమత.. శ్రీధర్ –సుమలత లకు, కూతురు అల్లుడు యాంసాని పద్మ–శ్రీనివాస్ లను , సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు,చిదురాల శ్రీనివాస్ లకు,

సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,, జిల్లా అధ్యక్షుడు నరహరి,,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## ఆల్ఫోర్స్‌లో స్నేహితుల దినోత్సవ వేడుకలు



**మల్యాల, ఆగస్టు 3 (నినాదం న్యూస్)** మల్యాల ఎక్స్‌రోడ్డులోని ఆల్ఫోర్స్ పాంశాలలో ముందస్తు స్నేహితుల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అందరి జీవితంలోనూ స్నేహితులు ఉంటారని, స్నేహితులుగా ఉండి కష్టసుఖాలతో పాటు మంచి చెడులను తెలుసుకుంటాం అన్నారు. ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్నేహితుల దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివిధ చిత్రాల ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్వానంగా అంబేడ్కర్ స్టేడియం

**కమిషనర్ కలిసి విజ్ఞప్తి చేసిన గడ్డం విలాస రెడ్డి కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అసోసియేట్ చైర్మన్,**



**కరీంనగర్, ఆగస్టు 3(నినాదం న్యూస్ ):** అంబేద్కర్ స్టేడియంలో లోపల బయట గడ్డి పెరిగి అద్వానంగా తయారై చిన్నపాటి వర్షాలకు వర్షపు నీరు నిలచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. అని గడ్డం విలాస రెడ్డి,కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అసోసియేట్ చైర్మన్,అన్నారు.ఈ సందర్భంగా కమీషనర్ కోరినది ఏమనగా స్టేడియం చుట్టుపక్కల ఉన్న డివిజన్ ప్రజలు ప్రతిరోజు ఉదయం.సాయంత్రం వ్యాయామానికి, నడకకు వస్తుంటారు. బురద వల్ల వాకింగ్ ట్రాక్ పై నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. బురద వల్ల దోమలు చేరి అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది.అలాగే గడ్డిలో పాములు దూరే అవకాశం ఉంది. కాబట్టి గడ్డిని తీసివేసి బురదలో డస్ట్ పోయించి వాకర్స్ కి ఇబ్బంది లేకుండా చేయాలని విలాస్ రెడ్డి కోరారు.కమీషనర్ కలసి విజ్ఞప్తి చేసిన వారిలో అర్బన్ బ్యాంక్ మెంబర్ ముక్క భాస్కర్,సర్దార్ ధమాన్ సింగ్, బత్తిని చెంద్రయ్య తదితరులు ఉన్నారు.

## తల్లిపాలు పిల్లలకు బలం

**సిర్పూర్,ఆగస్టు03(నినాదం న్యూస్):** తల్లిపాలు పిల్లలకు బలమైనవని అంగనవాడి సూపర్వైజర్ షకీరా బేగం అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం నియోజకవర్గంలోని కౌటాల మండలం వైగాంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పసిపిల్లలకు తల్లిపాలు శ్రేష్టమైనవని, తల్లిపాలు తాగించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె అన్నారు. తల్లులు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారంపై ఆమె పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శారమ్మ, ఎం. మోక్షనరీ, ఏఎన్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, అనుప్, గర్భిణీలు, పిల్లలు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను బీఆర్ఎస్ పట్టించుకోలేదు..

**ఉద్యోగాల నియామకమే చేపట్టలేదు..**
**కాంగ్రెస్ హయంలోనే నిరుద్యోగులకు న్యాయం..**
**ఇచ్చిన మాట ప్రకారమే జాబ్ క్యాలెండర్ విడుదల..**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్, ఆగస్టు 3(నినాదం న్యూస్ ):** పదేళ్ల పరిపాలన కాలంలో బిఆర్ఎస్ నిరుద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదని, ఉద్యోగాలు అసలు భర్తీ చేయలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు.ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో విడుదల చేసిందని పేర్కొన్నారు. మీ హాయంలో ఒక్క ఉద్యోగము భర్తీ చేయలేధని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా జాబ్ క్యాలెండర్ ని విడుదల చేసిందనీ, ఉద్యోగాలు భర్తీ చేయడం అసలు మీకు ఇష్టం లేదా అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు న్యాయం చేయడం మీకు నచ్చదా అని మండిపడ్డారు. మీ హాయంలో నిరుద్యోగులను పట్టించుకోలేదని, ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే ఇష్టానుసారంగా మాట్లాడడం పద్ధతిగా లేదని హితవు పలికారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 32,410 మంది నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించిందని పేర్కొన్నారు. మరో 13505 ఉద్యోగాల నియామకం చివరి దశలో ఉందని తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో ఉద్యోగ నియామకాల ప్రకటనలు రద్దు కావడం, వాయిదా వేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రశ్న పత్రాల లీకు, పరీక్షల తేదీల ఓవర్ ల్యాప్ తో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు.గ్రూప్ 1 పరీక్ష బీఆర్ఎస్ ప్రభుత్వ సమర్ధతత వల్ల వాయిదా పడిందని తెలిపారు. 2023 మార్చి 17న పేపర్ లీకు వల్ల గ్రూప్ 1 పరీక్షను రద్దు చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒక ప్రణాళిక బద్ధంగా నిరుద్యోగులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేలా జాబ్ క్యాలెండర్ ను రూపొందించిందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఏ ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారని విషయాన్ని జాబ్ క్యాలెండర్లో పొందుపరి చిందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

# స్రవంతి కళాశాల స్నేహితుల దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట,ఆగస్టు 3(నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు తమ అధ్యాపకుల చేతుల మీదుగా స్నేహితుల దినోత్సవ కేక్‌ను కట్‌చేయించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైనదన్నారు.మంచి స్నేహితుడు ప్రతివ్యక్తికి ఒక్కరు ఉన్నా ఎంతో భరోసాగా ఉంటుందన్నారు. తమ కష్టసుఖాలను పంచుకొనే స్నేహితుడు ఉన్నప్పుడు మనలో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. స్నేహితుడు ఇచ్చిన ధైర్యంతో ఉన్నత శిఖరాలకు ఎదిగిన వారు ఎందరో ఉన్నారన్నారు. స్నేహంలో చిన్న చిన్న మనస్పర్థలు వచ్చినా సర్దుకుపోవాలన్నారు. కళాశాలలోని ప్రథమ సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులు కలిసి మెలిసి ఉంటూ చదువుల్లో, ఆటల్లో ముందుంటూ భవిష్యత్తులో ఒకరికొకరు తోడునీడగా ఉండాలని సూచించారు అనంతరం విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకుంటు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.... ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్స్ కొండ విజయ్, రహమాన్, అధ్యాపకులు దొరబాబు,సమ్మయ్య,దేవేందర్ రావు,తిరుపతి, రమేష్,కుమార్,శ్రీనివాస్,మధుకర్,శ్రావణి,అలివేని,దివ్య,మంజూష,విద్యార్థులు పాల్గొన్నారు.. %ఖఅశ్రీ